చెప్పడానికున్నాడు. నేనింటిలో ఇంత చాకిరీ చేస్తున్నా సంతోషం లేదు.

* * *

"అరే...దీపా...దామ్మాదా...బాబూ...చూడరా ఎవరొచ్చారో..." రజనీకాంత్ తల్లి శాంతమ్మ పిలచింది.

"వస్తున్నానమ్మా!" గదిలో నుండి వచ్చిన ఆస్వరం కాంత్ ది.

కొద్దిక్షణాల తర్వాత పన్నెండు పదమూడేళ్ళ రజనీకాంత్ ఆ గదిలోకి వచ్చాడు ఓహో దీప వచ్చిందే!

"ఏం చేస్తున్నావు కాంతు?"

"కథలు పత్రిక చదువుతున్నాను."

"కథలు బాగున్నాయా?"

"ఓ...చక్కగా వున్నాయి."

రజనీకాంతు దీప కెదురుగా కూర్చున్నాడు.

శాంతమ్మ లేస్తూ "మీరిద్దరూ కబుర్లు చెప్పుకోండి అంతలో మీ ఇద్దరికీ వడ్డిస్తాను."

"వద్దుపిన్నీ నే నిప్పుడే భోంచేసి వచ్చాను." దీప అదోలా అంది.

దీప ప్రవర్తనకి శాంతమ్మ ఆశ్చర్యపోతూ ఆమె దగ్గరగా వచ్చి, అదేమమ్మా అలా వున్నావేం ఒంట్లో బాగు లేదా? నాకునిజం చెప్పమ్మా బంగారు తల్లివి కదూ! అంది.

"ఏం లేదు పిన్నీ ఏం లేదు." అటూండగానే ఆమె కంఠం బొంగురు పోయింది.

(సశేషం)

ఎల్లప్పుడూ......
టి. ఎన్. హెచ్. వారి
♦ సైనిక్స్ ♦ ఆర్. ఓ.
కలర్ బనీన్లనే
ఉపయోగించండి.
ఆంధ్రా మరియు ఒరిస్సా ఏజెంట్లు:—
దుర్గా ఏజెన్సీస్, పి. బి. నెం. 84, విశాఖపట్నం-4.

# పాపమా? శాపమా?

రచయిత్రి: శ్రీమతి పి మాణిక్యం.

(గతసంచిక తరువాయి)

"నేను సమాజం దృష్టిలో ఆగర్భ శ్రీమంతురాల్ని! ఉప్పు, పులుసు తింటున్న నాకూ కోరికలు కలుగుతాయ్, అవి అలాగే ఈ క్షణం వరకు మిగిలిపోయాయి లలితా! మిగిలిపోయాయి!! డబ్బుతోనే సర్వ సౌఖ్యాలూ వున్నాయన్న భ్రమకొద్ది - ఈ నరకంలో యిరికి, శారీరకమైన కోరికలతో కాలిపోతూ-జీవచ్ఛవంలా వున్న నేను ఏమని ఎవరితో చెప్పను? మా వారికి పేరుకే భార్యను. రాత్రిళ్ళు-మా ప్రక్కకి దూరం. మరో సుందరాంగితో ఆయన గదిలో కులుకుతూ వుంటె - పిచ్చెక్కి నిద్రమాత్రలు మింగి నాగదిలో నిశ్శబ్ద నిశీథంలోకి జారిపోతా! ఎదురు తిరగ లేను నా దారి వెదుక్కో లేను." అంటూ అప్రయత్నంగా తన బాధను వెళ్ళగ్రక్కింది వాణి.

పూర్తిగా విన్న లలితకు-భూమ్యాకాశాలు ఏకమై భయంకరమైన ప్రళయం ఏర్పడిందా అన్నట్లనిపించింది. ఇంత బాధను-ఇన్నాళ్ళూ ఎలా తనలో దాచుకోగలిగిందా? అన్న ప్రశ్నకి కుస్తీ పడుతూవుంది.

మరలా వాణి ప్రారంభించింది, కన్నీళ్ళను పయ్యెదలో తుడుచుకుంటూ—

"ఏనాటికైనా-భర్తగా తన అమరాగాన్ని

చిలికిస్తారనే ఆశతోనే-ఆశాజీవిగా జీవిస్తున్నాను లలితా! ఏదో ఒక రోజు తన తప్పు తెలుసుకుని, నన్ను తన అక్కున చేర్చుకుంటారని ఆశవుంది. తప్పక నా కోరిక నెరవేరుతుందే''

కొద్దిక్షణాలు నిశ్శబ్దం.

లలిత వున్న పళంగా అన్నదిలా-

''మగవాళ్ళ కాలికింద పురుగులా - పిరికివాళ్ళలా నలిగిపోవాలా? భయపడి-గులాములు కావాలా? నథింగ్! మనం తప్పుగా ప్రవర్తించలేదే? మనిషికోనీతా? ఇదెక్కడి న్యాయం?

''కావచ్చు. కాకపోవచ్చు, పరిస్థితుల్ని అనుసరించి మనం పోవాలి! ఎదురు తిరిగి ప్రయోజనం లేదు నిన్ను ప్రాణంగా ప్రేమించే వ్యక్తి కన్నా, వుద్యోగమే నీకు ముఖ్యమా? నువ్వయినా వుంటున్నావని తృప్తిగా వూపిరి పీల్చుకున్నాను. జరిగింది కలని-వెంటనే యింటికి వెళ్ళి ప్రతాప్‌కి క్షమాపణ తెల్పుకో'' అని అంటున్న వాణి మాటలకు చకితురాలైంది లలిత.

''భర్త ఇష్టాఇష్టాల్ని భార్య, భార్య మనోభావాల్ని భర్త గుర్తించితే మంచిదె. కాని-కొందరు అంగీకరించరు. ఈనాడో రేపో మనకూ సామాజిక విలువ రాకమానదు అంతవరకూ-భర్త ఇష్టానికి భార్య వ్యతిరేకంగా ప్రవర్తించకూడదు. దయచేసి నా మాటవిని-యింటికి వెళ్ళు డోంట్ థింక్ అదర్ వైజ్!'' అని ఓదార్చేలా అన్నది వాణి.

భారంగా నిట్టూర్పుతూ - మరేం ఎదురు చెప్పక యింటిదారి పట్టింది లలిత.

ఇంట్లోకి అడుగుబెట్టి ఇల్లంతా చూసింది. ప్రతాప్ జాడలేదు. ఆమె అడుగులు తడబడుతున్నాయ్. శరీరంలో ఓ సన్నటి వణుకు. మనసు కీడను శంకిస్తోంది. చిరు చెమటలు తనువును ఆవరించి-కొంచెం కొంచెం అదుపుతున్నాయ్. టేబిల్ ముందున్న కుర్చీపై స్థిమితం లేని చిత్రంతో కూర్చొంది లలిత.

వెక్కిరిస్తున్నట్లు - ఎదురుగా ప్రతాప్ దస్తూరీతో-వుత్తరం. దాన్ని తీయాలంటె భయంగా వుందామెకు. కళ్ళు ఖమ్మి, చీకట్లుక్రమ్మినట్లు ఫీలయింది. చివరికి కంపిస్తున్న చేతుల్తో, స్రవిస్తొన్న కన్నీళ్ళతో వుత్తరాన్ని తీసి చదువనారంభించింది.

''శ్రీమతికి'' అని ప్రారంభించి, కొసేపాగి...

''ప్రతాప్ ముద్దులతో''-ఆశిస్సులు, మరి కొంచెం ఆగి-సన్నగా వణుకుతున్న పెదవుల్తో-ఇలా చదవడం ప్రారంభించింది లలిత-

''పిచ్చిగా ప్రేమించి - ప్రణయసుందరిలా ఆరాధించి-దారిద్ర్యమనే ఆభరణంతో నిన్ను వివాహం చేసుకున్నాను. ఆదర్శ శ్రీమంతురాలివే అయినా-ఆదర్శ మూర్తినే అని నా అణువణువున పొంగిపోయాను గోదావరి నదులా-

కాని-నువ్వు వుద్యోగం చేయడం - నాకే మాత్రం యిష్టంలేదు అంటె - అనుమానం రవ్వంత లేదు. కాని నా వూహాల్లో ఖర్చులను తగ్గించుకుని-కష్ట సుఖాల్లో పాలు పంచుకుని, నిత్యం నా ఎదపైన నీ తలను ఆనించి వుండాలన్నదే కోరిక.

నువ్వు గుమ్మం దాటినప్పుడు-నా మనస్సులోని ఆవేదన ఎంత రగిలిందో, నీకేం తెలుసు? ప్రేమించడం - ప్రేమించ బడడం - సృష్టిలోని చిత్రం! నా కళ్ళల్లో వున్నది నీ రూపం. వూపిరిలో నీ చిలిపిపనుల దొంతరులు. గుండెలో

నీ కలికి తనం. రక్తంలో - మలినంలేలి తొలి వుషస్సులాంటి మన మొదటి పరిచయం.

ప్రేమ-అభిమానం ఏదైనా ఎక్కువ అయితే భరించే శక్తి మానవుడికి లేదు. తక్కువయినా అంతేనని నావుదేశం. అంతులేని మన బ్రతుకు కాలవ గట్టలు తెగిపోయాయి. బంధాలూ - అనుభంధాలూ తెంచుకోనూ లేం- పెంచుకోనూ లేం! ఏదయినా వ్యక్తిత్వం అందరికి ఒకటే! హక్కులూ, బాధ్యతలూ ఒకటే! కాదనను. మరి నీచేత వుద్యోగం చేయించి-నిన్ను శ్రమకు గురిచెయ్యడం, ససేమిరా యిష్టంలేదు. అంతే కాని మరే దురుద్దేశం నాలో లేదు. ఆవేశంలో నేనదో అన్నంత మాత్రాన గుమ్మం దాటుతావని నేను ఊహించలేదు. సుమనస్త్వం నాది! నువ్వేదూరమైన నాడు - నేనెందుకు లలితా? లాలించే-లాలిత్యంలేని లైఫ్ దేనికి?

"లలితా!
అందుకో నాప్రేమ కవిత
ఆదేమన ప్రణయ మమత
ఆకలి దప్పులేని -
ఆరని-తీరని-సమతా వనితా!
నా ప్రేయసీ!...
సుమధుర మంజుల భాషిణీ!
చిరుదరహాస నవ్య కావ్య నాయికా!
అయ్యాను నీకే అంకితం!
కావాలి నీ ప్రణయ సుఖం!
అదే నా జీవితం!..."

అని ఆనాడు మన తొలి చూపులో ప్రేమ కలిపిన రోజున వ్రాసిన కవిత ఇది! వాస్తవంలో అది వ్యర్థంగా నన్ను ఎదురు తిరిగింది.

జన్మంటూ వుంటే... మరోజన్మలో - నీకు భర్తగా పుట్టి...ఇక వ్రాయలేను.

కన్నీళ్ళతో!
"ప్రతాప్"

ఒకటికి పదిసార్లు వుత్తరం చదివి-వున్న పళంగా...పరుగువంటి నడకతో-వీధిన బడింది లలిత.

మీకు తెలుసా? మీరు ధరించియున్నది.
IS. No. 4964
సి. టెక్స్
బనియన్లని?
లేనిచో, నేడే "సి. టెక్స్" బనియన్లను కొని ధరించండి.
అవి:- చక్కని అల్లిక - సరైన కొలత, దీర్ఘకాల మనిక, ధరించితే హాయి నిచ్చును.
: తయారించువారు :
Grams: CEETEX Phone: 21290
CHOWDAMBIKAI KNITTING CO.,
KAMARAJ ROAD :: TIRUPUR-638 604



పిచ్చిదానివలె ముందుకుపోతోంది, ఏమిటో ఎందుకో? దారిన పోయే జనం వింతగా ఆమెను చూస్తున్నారు. నడక జోరు హెచ్చింది. నోరెండింది. చెవులు వెంబడి - వేడిగాలులు వీస్తున్నాయ్.

నడుస్తున్న ఆమె కాళ్ళకు సడన్ బ్రేకులు పడ్డాయి! చూచింది, ఎదురుగా లారీ - క్రింద - రక్తంతో తడిసి ముద్దయివున్న ప్రతాప్ శరీరం! వున్నపళంగా నేల కూలింది లలిత.

ఆమె హృదయంలో ఘర్షణ - మనసులో ఘర్షణ - ఎందుకిలా తను చేసిందీ? ఇలా జరుగుతుందని తెలుసా? తెలియదు.

ఆమె గుండెలో స్పీడు అందుకుంది. ఇది నా పాపమా - శాపమా అంటూ కర్ణకఠోరంగా అరుస్తూనే తక్కున ఆగిపోయిందా శబ్దం. చూసారు జనం. "అది పాపమో-శాపమో" అక్కడున్నవారిలో ఎవరికీ తెలియదు.

(సంపూర్ణం)


# కథాంజలి

[చక్కని కథల మాస పత్రిక]

స్థాపితం 1938.

విడి ప్రతి ... 50 పైసలు

సంవత్సర చందా ... రూ. 9-00

(రెండు ప్రత్యేక సంచికలతో సహా)

నేడే చందాదారలుగా చేరండి

అన్ని హిగ్గిన్ బాథమ్స బుక్ స్టాల్సులో దొరుకును.

♦ కథాంజలి ♦

నెం. 10, మురుగేశ మొదలి వీధి,

మదరాసు - 600 001.







మా స్టూడియో ప్రతినిధి ఎ. ఆర్. రామప్రసాద్, బి.కాం.

★★★

## అపర్ణా కంబైన్స్ "ఆశాదీపాలు" (కలర్)

అపర్ణాకంబైన్స్ పతాకంపై శ్రీ వారి వర్ణచిత్రం "ఆశాదీపాలు" కొన్ని రీళ్ళు పత్రికాప్రతినిధులకు గాను ప్రత్యేకంగా పల్లవి ఆడిటోరియంలో ప్రదర్శించారు. ప్రదర్శనానంతరం ఉడ్ లేండ్స్ హోటెల్ లో చక్కని విందు ఏర్పాటు చేసారు.

చిత్రం చూస్తున్నంతసేపు మనం ఈలోకాన్నే మరిచిపోతాం. ఇక రెండు మూడు షెడ్యూలుతో చిత్రం పూర్తవుతుందని చిత్ర నిర్మాత తెలిపారు. మన ఊహలో "శంకరాభరణం" చిత్రం తరువాత మరోక గొప్ప చిత్రాన్ని ప్రజలు చూడబోతున్నారని అనిపించింది. తెలివయస్సులో తెలిసో, తెలియకో చేసే పొరపాట్లు ఎంత వరకూ దారితీస్తుంతో, అద్దంలా చూపుతున్న చక్కని చిత్రమే "ఆశాదీపాలు".

ఈ "ఆశా దీపాలు" చిత్రానికి కథకుడు, దర్శకుడు శ్రీ ఇ. వి. రెడ్డి. ఈ చిత్రానికి గాను నాల్గు చక్కని ఆణిముత్యాల్లాంటి పాటలను రంగుల్లో చిత్రీకరించారు.

సీతారాముల్లా సుభద్రా శ్రీధరం అనే భార్యాభర్తలకి లవకుశల్లాంటి రాము-రంగా అనే పిల్లలు. వీరి ఇల్లు గుడి అయితే, తల్లి తండ్రి దేవతలు. పిల్లలు గుడిలో దీపాలు.

ఆ తల్లితండ్రులు తమ పిల్లలతో కలిసి దీపావళి పండుగనాడు సంబరంగా పాడుకుంటారు.

ఇలా పాడుకుంటూ సంబరపడిన ఆ సంసారం ఎంతో కాలం యీ పాటే సాగలేదు. సూర్యుడికయినా గ్రహణం తప్పదని, యింత ఆనందమయిన కుటుంబంలో చిన్నవాడయిన రంగా అల్లరి చేష్టలు, వారి ఆనందానికి నిజమయిన